# విశాలాంధ్ర గుంటూరు జిల్లా

## నూతన ఆలోచనలతోనే జీవితంలో మార్పు

విశాలాంధ్ర-గుంటూరు : జీవితంలో ఎవరైనా మార్పుతో పాటు అభివృద్ధి చెందాలనుకుంటే నూతన ఐడియాలతోనే సాధ్యమని విజయవాడలోని ఎస్టీపీఐ జాయింట్ డైరెక్టర్ బి.వినయ్ కుమార్ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని టెక్నాలజీ బిజినెస్ ఇంకుబేటర్ వారు న్యూఢిల్లీలోని డీఎస్టీ ఆర్థిక సహాయంతో 'వీఐఐఐఎస్ఏ(విజ్ఞాన్స్ ఇన్నోవేషన్, ఇగ్నిషన్ అండ్ ఇంకుబేషన్ ఫర్ స్టార్టప్ యాక్సిలరేషన్) టెక్నాలజీ బిజినెస్ ఇంకుబేటర్ స్టార్టప్ ఫండింగ్ ఏంజెల్ ఇన్వెస్టర్స్ అండ్ వెంచర్ క్యాపటలిస్ట్స్) సదస్సు కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు 12 రాష్ట్రాల నుంచి ఎంపికచేసిన 30 స్టార్టప్ కంపెనీలు హాజరయ్యాయి. ఈ 30 కంపెనీలు ప్రారంభించాలనుకుంటున్న వివిధ రకాల స్టార్టప్ కంపెనీల ఐడియాలను ఈ సదస్సులో తెలియజేసారు. ఉత్తమంగా ఉన్న స్టార్టప్ కంపెనీల ఐడియాలకు విజ్ఞాన్స్ టీబీఐ ఆర్థికంగా తోడ్పాటు నందించనుంది. వినయ్ కుమార్ మాట్లాడుతూ సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు వచ్చే వారికి ఎల్లప్పుడు ఆర్థిక తోడ్పాటును అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. విజయవాడలోని ఎస్టీపీఐ డిప్యూటీ డైరెక్టర్ డి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ చిన్న చిన్న ఆలోచనలకు టెక్నాలజీను జోడించడం ద్వారా పెద్ద బిజినెస్‌గా మార్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సత్గురు క్యాటలైజర్స్ సీఈవో పి.గోపాలకృష్ణ, ఎండియా పార్టనర్స్ వెంచర్ క్యాపటలిస్ట్ రాఘవ గుప్త, సక్సీడ్ వెంచర్స్ ఏంజెల్ ఇన్వెస్టర్ రుతిక్ జాదవ్, హైదరాబాద్ ఏంజెల్స్ బోర్డ్ మెంబర్ సుబ్బారావు నీలంరాజు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై అవగాహన

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరిలోని నిర్మల ఫార్మసీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఎస్వీఈఈపీ సంయుక్త ఆధ్వర్యంలో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంకు నిర్మల ఫార్మసీ కళాశాల, ఎస్వీఈఈపీ సూపర్‌వైజింగ్ ఆఫీసర్ సిహెచ్ సీతామహాలక్ష్మి, నోడల్ ఆఫీసర్ రెవరెండ్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి పాల్గొన్నారు. అనంతరం సీతామహాలక్ష్మి, సిస్టర్ జి.నిర్మల జ్యోతి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాములు రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఓటు అనేది మన భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు దాటినటువంటి ప్రతి భారత పౌరులకు కల్పించినటువంటి హక్కు అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ రేఖా నరేష్ బాబు, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ నిహారిక, అమూల్య, హేమలత, రితేష్, దివ్యశ్రీ, కుమార్ పాల్గొన్నారు.

## దీక్షాపరులకు అన్నదానం

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక నెహ్రూనగర్‌లోని కోదండ రామాలయంలో వేద సీడ్స్ ఆధ్వర్యంలో దీక్ష స్వీకరించిన స్వాములకు ఏర్పాటు చేసిన చద్ది కార్యక్రమాన్ని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ ప్రారంభించారు. తొలుత తులసి ధర్మచరణ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి మహా నైవేద్యం సమర్పించి దీక్ష స్వీకరించిన స్వాములకు చద్దిని వడ్డించారు. తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా అన్నదానం మంచి కార్యక్రమని, మాల ధరించిన వారికి అన్నదానం చేయటం మహాభాగ్యమన్నారు. నగరంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమాలకు దాతల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఆళ్ల శ్రీను స్వామి నెహ్రూనగర్‌లో పూజా, సేవా కార్యక్రమాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో అయిశెట్టి శ్రీనివాసరావు, బండి రామ ప్రభు, యర్రగోపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట పొలాలను పరిశీలించిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి నియోజకవర్గం చిర్రావూరులో జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన నాయకులు పర్యటించి నష్టపోయిన పంటను పరిశీలించి రైతులను పరామర్శించారు. చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ భారీ వర్షాలకు ఇప్పటం గ్రామంలోని అరటి తోటలకు కోలుకోలేని దెబ్బతీసి వేలాది ఎకరాలలో రైతులకు నష్టాలను చవిచూపించిందని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బడే కోమలి, మునగపాటి వెంకట మారుతీరావు, తిరుమలశెట్టి కొండలరావు, సాధు చంద్రశేఖర్, వాసా శ్రీనివాసరావు, సింగంశెట్టి వెంకట్, తిరుమలశెట్టి నరసింహారావు, తిరుమలశెట్టి మురళీకృష్ణ, గంజి రమేష్, అడపా విజయ్, పోకల శివయ్య, పోకల హనుమ, పోకల శివ, పోకల సుధీర్, వేంపాటి హరినాథ్, షేక్ కరీముల్లా, పోకల చిన్న, నారంచెట్టి అంజయ్య, పోకల శీను, నారంశెట్టి వెంకటప్పరావు, ట్రంకసాల ఏసుబాబు, నాగ మల్లేశ్వరరావు, యర్రబాలెం గ్రామ అధ్యక్షుడు కాపరౌతు సుందరయ్య పాల్గొన్నారు.

## రక్తదానం మహాపుణ్యకార్యం

విశాలాంధ్ర-గుంటూరు : అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారని, ప్రతిఒక్కరూ ఏదోక సమయంలో రక్తం దానం చేయడం వలన ప్రాణదాతలుగా నిలుస్తారని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ అన్నారు. శుక్రవారం స్థానిక లక్ష్మీపురం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి రోహిణి కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ధర్మచరణ్ మాట్లాడుతూ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వారు ప్రతి ఏడాది డిసెంబర్ 8వ తేదీన ఈ బ్లెడ్ క్యాంపు నిర్వహించడం, సేకరించిన బ్లెడ్‌ను ప్రభుత్వ ఆసుపత్రులకు, ప్రభుత్వాధిరత బ్లెడ్ బ్యాంకులకు పంపడం చాలా మంచి విషయమని అన్నారు. దేశంలో 37 శాతం మంది మాత్రమే రక్తదానం చేయడానికి అర్హులని, వారిలో ప్రతి సంవత్సరం 10 శాతం కంటే తక్కువ మంది మాత్రమే రక్తదానం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ బి.అరుణ్ కుమార్, పి.యువటూరి, మేనేజర్ బి.వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అద్భుత కళాకారిణి మహానటి సావిత్రి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నవరసాలను అవలీలగా పోషించగల అద్భుత కళాకారిణి, మహానటి సావిత్రి అని సినీ రంగ విశ్లేషకులు ఎ.అమరాచారి కొనియాడారు. సావిత్ర జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో మనమూ పాడుదాం! రండి! బృంద సభ్యులు సావిత్ర చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమరాచారి మాట్లాడుతూ సావిత్ర గురించి చెప్పాలంటే మాటలు చాలవని, అభినయ అందం గురించి ఎంత గొప్పగా వర్ణించినా తక్కువేనన్నారు. రచయిత, సినీ దర్శకులు కె.జయకుమార్ మాట్లాడుతూ తెలుగు తెరకు చెరగని జ్ఞాపకం సావిత్రి అని అన్నారు. విశ్రాంత ఇంజనీర్ మాడభూషి ఘనశ్యామాచార్యులు మాట్లాడారు.

## రైతాంగాన్ని ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలి

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్**

విశాలాంధ్ర-తెనాలి : మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో పంటలు కోల్పోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గ పరిధిలోని నేలపాడు, ఐతానగర్, కంచెర్లపాలెం, సోమసుందర పాలెం గ్రామాలలో గురువారం నీట మునిగిన పంట పొలాలను పార్టీ నాయకులతో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల బాధలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తమ బాధను వివరిస్తూ ఎకరానికి రూ.50 వేలకు పైగా పెట్టుబడి పెట్టామని, చేతికి వచ్చిన పంట వృథా అయిపోయిందని సీపీఐ నేతల వద్ద వాపోయారు. జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎటుచూసిన పొలాల్లో వరిపైరు నీట మునిగిపోయిందని, నీటిలో తేలుతున్న వరి ఓదెలు, కోతకు వచ్చిన పంట నీటిలో మునిగి ఉన్న పైరు దృశ్యాలు వారి హృదయాలను కుదిపివేశాయన్నారు. రైతులను ఈ తుఫాను నిండా ముంచేసిందన్నారు. పంటనష్టాన్ని అంచనా వేసి రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. సింగారావు మాట్లాడుతూ రైతాంగం ఇంత పెద్ద విపత్తును ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి చలనం లేకపోవడం శోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీపీఐ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు, జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు పాశం వెంకటేష్, ఏఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు రవితేజ, రాజేష్, ఏఐటీయూసీ నాయకులు పరచూరి వెంకటేశ్వరరావు, బి.కృష్ణ, శేఖర్, రైతులు కొక్కిలిగడ్డ శ్యాం, బుజ్జి పాల్గొన్నారు.

## నేడు రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు : మిచౌంగ్ తుఫాన్ కారణంగా చేతికొచ్చే పంట నీటమునిగి రైతు విలపిస్తున్న తీరు వర్ణనాతీతమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుఫాన్ దెబ్బకు రాష్ట్ర వ్యాప్తంగా వరి, మొక్కజొన్న, జొన్న, పత్తి, మిర్చి పంటలతో పాటు అరటి తోటలు నీటమునిగి ఆయా పంటలు వేసిన రైతు నేడు తీవ్ర నష్టాలలో కూరుకుపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది రూపాయాలు పెట్టుబడి పెట్టి వేసిన పంట చేతికొచ్చే సమయంలో నీట మునగడంతో ఆ రైతు గోడు వర్ణించలేనిదన్నారు. నెల 9వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో విజయవాడలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్టు వెల్లడించారు. రానున్న రోజులలో వ్యవసాయం, రైతాంగం బతికిఉండాలంటే ప్రభుత్వం తక్షణమే మేలుకొని నష్టపోయిన రైతాంగాన్ని, కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంతరావు, షేక్ వలి, బందెల నాసర్ జీ, ఆకిటి అరుణ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జంగాల చైతన్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తుపాను వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించిన శ్రీనివాసరావు

విశాలాంధ్ర-క్రోసూరు : మిచౌంగ్ తుఫాను వలన దెబ్బతిన్న పంటలను సీపీఐ పెదకూరపాడు ప్రధాన కార్యదర్శి మునుగోడు శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ వరి పంటకు నష్ట పరిహారాన్ని రూ.40వేలుగా, లక్ష రూపాయలను మిరప పంటకు నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్ట పరిహారాన్ని వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. అంతేకాకుండా ఆస్తి నష్టం, పశువుల నష్టం జరిగిన వారికి ఆర్థిక సహాయాన్ని అందించి వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని కోరారు. నష్ట పరిహార విషయంలో ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందిందని, దీనిపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బైరవపట్నం రామకృష్ణ మాట్లాడుతూ పంటల బీమా పథకాన్ని త్వరితగతిన తయారు చేసి రైతులకు చేదోడు వాదోడుగా నిలవాలని కోరారు. వరి పంటకు రూ.50వేలు, కౌలు రైతులకు ఎక్కడ అసౌకర్యం కలవకుండా..వారు బలవన్మరణాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు హామీలకే పరిమితం కాకుండా అమలుపరచడానికి కృషి చేయాలని కోరారు. త్వరలో పార్టీ ముఖ్య నాయకులు కూడా పర్యటించి దెబ్బతిన్న పంటలపై ఒక మెమోరాండాన్ని ఎమ్మార్వో, జిల్లా కలెక్టర్‌కు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కార్యదర్శి కంచేటి పెద్దబ్బాయి, నాగేశ్వరరావు, పాండు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నేటి సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయండి

**కోట మాల్యాద్రి**

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు కలెక్టరేట్ వద్ద ఈ నెల 9న తలపెట్టిన గుంటూరు నియోజకవర్గ అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నగర గౌరవాధ్యక్షులు కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల కష్టార్జితాన్ని కొల్లగొట్టిన అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్య దొంగల్ని శిక్షించాలని, బాధితుల డిపాజిట్ సొమ్ము సత్వరం ఇప్పించి, డిపాజిటర్లు, ఏజెంట్ల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు. బాధితులకు న్యాయం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకునే చివరి అవకాశాన్ని జారవిడువవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. జగన్‌మోహన్ రెడ్డి మాట నమ్మి ఓట్లు వేసి గెలిపించిన లక్షలాది మంది అగ్రిగోల్డ్ బాధితుల ఆక్రందనలు రాష్ట్ర ప్రభుత్వానికి వినిపించడం లేదా అని ప్రశ్నించారు. మాట తప్పను... మడమ తిప్పను అంటే ఇదేనా అని నిలదీశారు. పేదల సంక్షేమ పథకాల కోసం రూ.2.5 లక్షల కోట్లు బటన్ నొక్కి ఉచితంగా అందిస్తున్న ముఖ్యమంత్రి అగ్రిగోల్డ్ బాధితుల డిపాజిట్స్ ఇప్పించడంలో ఇంతటి కాలయాపన అవసరమా అని అన్నారు. అగ్రిగోల్డ్ కంపెనీ చేతిలో మోసపోయిన బాధితుల సమస్యలను పదోరత్నంగా భావించి మ్యానిఫెస్టోలో పెడుతున్నానని చెప్పి మోసగించడం సమంజసం కాదని అన్నారు. లక్షలాది మంది జీవితాలతో ముడిపడి ఉన్న అగ్రిగోల్డ్ డిపాజిట్‌దారుల కేసు పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నగర ప్రధాన కార్యదర్శి పెదరామయ్య, సంజయ్, సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

## పంచాయతీలపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-దుర్గి : గ్రామ కార్యదర్శులు పంచాయతీలపై పూర్తి అవగాహన కలిగి ఉంటే విధుల నిర్వహణ సులభమవుతుందని ఎంపిడివో కె.సమతా వాణి అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీల రాబడి, పరిపాలన విధానం అనే అంశంపై కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చెత్త సేకరణ, ఎరువు తయారీ కార్యరూపం దాల్చాలన్నారు. నగదు రహిత చెల్లింపులకు సాంకేతిక పరికరాలను ఉపయోగించాలన్నారు. ముందుగా ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాలు సంబంధించి నిర్వహణ ఏర్పాట్లు గురించి సమీక్షించారు. మండల విద్యాశాఖాధికారి బెంజిమెన్ మాట్లాడుతూ మండలంలో 74 మంది విద్యార్థులు బర్త్ సర్టిఫికెట్స్ లేక వారికి ఆధార్ కార్డులు లేవని, కలెక్టర్ ఆదేశాలు మేరకు డిజిటల్ అసిస్టెంట్లు ఆ విద్యార్థులు వచ్చినప్పుడు సర్టిఫికేట్ కోసం రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి జీఎల్ఎన్ గుప్తా, ఏఓ శివప్రసాద్, ఎపిఓ చిన వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రేడ్-5 సెక్రటరీలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడికి డాక్టరేట్ పట్టా

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు : ప్రతిపాడు నియోజకవర్గంలోని వట్టిచెరుకూరు మండల పరిధిలో వింజనంపాడు గ్రామం వద్ద గల కేకేఆర్ అండ్ కెఎస్ఆర్ కళాశాల నందు కంప్యూటర్ సైన్స్-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో డి. హరికృష్ణ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. 'ఏ-ఫిజిబిలిటి అనాలసిస్ ఇన్ డిటెక్టింగ్ బాల్ నెట్స్ బై మిషన్ లెర్నింగ్ మెథడ్' అనే అంశంపై తాను చేసిన పరిశోధనకు శ్రీ సత్య సాయి యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మెడికల్ సైన్సెస్, శ్రీహోర్, మధ్యప్రదేశ్ డాక్టరేట్‌ను ప్రధానం చేశాయి. యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ హర్షలోహియా డాక్టర్ బి. భాను ప్రకాష్ పర్యవేక్షణలో డి.హరికృష్ణకు డాక్టరేట్ రావడం తమకు ఎంతో గర్వకారణం అని కిట్స్ కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు తెలిపారు. క్లిష్టమైన సాంకేతిక పరిజ్ఞానంపై చేసిన పరిశోధనలో డాక్టరేట్ రావటం ఎంతో ఆనందదాయకమని కొనియాడారు. కళాశాల కార్యదర్శి కోయి శేఖర్, ప్రిన్సిపల్ డాక్టర్ పి. బాబు, అకాడమిక్ డైరెక్టర్ కె.బాబు, విభాగాధిపతి డాక్టర్ జి.మురళి అభినందించారు.

## పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల పరిధిలోని గ్రామాల్లో ఇటీవల మిచౌంగ్ తుఫాను వలన నీట మునిగిన పంట పొలాలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. మండలంలోని పెదపాలెం, పెదకొండూరు, చినపాలెం తదితర గ్రామాల్లో పర్యటించి పొలాలను పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంగళగిరి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ షేక్ సలీం, మండల అధ్యక్షులు కృష్ణ చౌదరి, పట్టణ అధ్యక్షులు కంతేటి జీవన్ సాగర్, తాడేపల్లి అధ్యక్షులు శామ్యూల్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేమిశెట్టి హనుమంతరావు, మహిళా నాయకురాలు కె.రాధిక ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-ఫిరంగిపురం: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 17 రకాల సంక్షేమ పథకాలపై వికసిత్ భారత్ యాత్ర కార్య క్రమంపై శుక్రవారం మండలంలోని గొల్లపాలెం, రేపూడి గ్రామ సచివాలయాల్లో భహిరంగ సమావేశాలు నిర్వహించారు. మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజలకు పథకాలపై వివరించారు. సాధికారతపై మహిళలకు భరోసా, పిఎం జనారోగ్య యోజన, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, పియం ముద్రయోజన, పియం. అవాస్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, అణగారిన వర్గాల కోసం పియం జన్‌ధన్, పియం సురక్ష భీమా యోజన, పియం జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, రైతు సంక్షేమానికి భరోసా, ఆహార భద్రతకు భరోసా, జల్ జీవన్ మిషన్,మాతృ వందనయోజన, పేదల కోసం కనీస సదుపాయాల కల్పన వంటి 17 రకాల కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఆయా శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు దాసరి మెల్కియా, చిట్టా అంజనీదేవి,వైస్ ఎంపిపి గుమ్మడి చంద్రం, ఇవోపిఆర్డి ఎం.ఎన్.ఎల్.కుమారి, పంచాయతీ కార్యదర్శులు గజేంద్రనాథ్, నాయక్, బిజెపి నాయకులు గొర్రెపాటి చంద్రశేఖరరావు, పేదల శ్రీనివాసరెడ్డి, రావూరి నారాయణరావు, కంతేటి బ్రహ్మయ్య, రాంబాబు, యమ్మాజీ హనుమంతరావు, గద్దం రాంబాబు, నేరేళ్ళ శ్రీనివాసరావు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 13న అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్ష

విశాలాంధ్ర-పొన్నూరు: ఈనెల 13న పొన్నూరులో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయాలని నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. పొన్నూరు పట్టణ కార్యదర్శి ఆరేటి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాలలో జరుగుతున్న అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షలలో భాగంగా డిసెంబర్ 13వ తేదీ ఒక్కరోజు దీక్షను పొన్నూరులో చేపడుతున్నామని ప్రభుత్వం చివరి బాధితునికి చివరి రూపాయితో సహా చెల్లించకుంటే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుంటూరు జిల్లా అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీన్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ 8 రాష్ట్రాలలో 32 లక్షల మందిని, 7 వేల కోట్ల రూపాయలు, మన రాష్ట్రంలో 19.52 లక్షల మందిని, 3685 కోట్ల రూపాయలు భారీ ఆర్థిక కుంభకోణానికి పాల్పడితే, బాధితులు రోడ్డున పడితే ఏ రాజకీయ పార్టీ నాయకులు పట్టించుకోని పరిస్థితిలో సిపిఐ పార్టీ అండదండలతో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పోరాటం కొనసాగిస్తే అప్పుడు రాష్ట్రంలో పర్యటిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేను అధికారంలోకి వస్తే 6 నెలల్లో అగ్రిగోల్డ్ బాధితుల బాధలన్నీ తీర్చేస్తానని హామీ ఇచ్చారన్నారని, కానీ అధికారంలో వచ్చిన తర్వాత అసోసియేషన్ అనేక పోరాటాలు చేస్తే రూ.10వేలు, రూ,20 వేల రూపాయలు లోపు డిపాజిట్ల వారికి మాత్రమే నిధులు ఇచ్చి పెద్ద మొత్తంలో కట్టిన డిపాజిటర్లకు మొండి చెయ్యి చూపారన్నారు. గుమ్మడి సురేష్, కత్తుల కోటయ్య, బడే సాయి, చింతల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జగనన్నే మా భవిష్యత్ అని గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త నూరి ఫాతిమా అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్' అన్నది జన నినాదంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్‌లో భాగంగా శుక్రవారం నియోజకవర్గంలోని 12వ డివిజన్ కింగ్ హోటల్, అహ్మద్‌నగర్ నందు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి పాలనపై ఇంటింటికీ వెళ్లి ప్రజాభిప్రాయం సేకరిస్తున్నట్లు చెప్పారు. అధికారంలో ఉంటూ పాలనపై ప్రజాభిప్రాయాలు తెలుసుకోవడం దేశ చరిత్రలో ఇదే తొలిసారని, అవినీతి రహితంగా అర్హులం దరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయడం వల్లే ప్రజల సంపూర్ణ మద్దతుతో తూర్పు నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని తెలిపారు. 12వ డివిజన్ ఇన్‌ఛార్జ్ సలీం, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ హన్ను, వైసీపీ నాయకులు ఉన్నారు.

## రక్షణ కల్పించలేని ప్రభుత్వాలపై ఉద్యమిద్దాం

**'ఆలా' ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్**

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : న్యాయవాదులకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలుపై పోరాటం చేద్దామని ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (ఆలా)ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ శుక్రవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. నడిరోడ్డుపై న్యాయవాదులను హత్యలు చేస్తున్నా ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులకు తక్షణమే ప్రత్యేక భద్రతా చట్టం అమలు చేయాలని, 10 సంవత్సరాలు దాటిన న్యాయవాదులను ప్రభుత్వ కోర్టు ఆఫీసర్స్‌గా గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక కోర్టులకు కనీస వసతులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ న్యాయవాదులు అసౌకర్యాలతో..అభద్రతా భావంతోను బిక్కుబిక్కుమంటూ జీవించాల్సిన పరిస్థితి నెలకొనడం దౌర్భాగ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదుల సమస్యలు, భద్రత పట్ల ఏపీ బార్ కౌన్సిల్ చిత్తశుద్ధితో పని చేయాలని మేడా శ్రీనివాస్ కోరారు.

## మధ్యతరగతి వ్యాపారస్తులకు నూతన రుణ పథకం ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : చిన్న, మధ్యతరగతి వ్యాపారస్తులకు రుణాలను అందించటానికి నూతన రుణ పథకాన్ని ప్రారంభించినట్లు ఫిన్వెస్కో క్యాపిటల్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ జక్కంపూడి రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక అరండల్‌పేట 11వ లైను 1వ అడ్డరోడ్డులో ఉన్న ఫిన్వెస్కో క్యాపిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రుణ గ్రహీతలకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎండీ జక్కంపూడి రవీంద్ర మాట్లాడుతూ ఉద్యోగులకు పర్సనల్ లోన్లు, వ్యాపార వేత్తలకు బిజినెస్ లోన్లు తమ బ్రాంచి నందు ఇవ్వబడతాయన్నారు. గుంటూరు పట్టణ ప్రజలు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫిన్వెస్కో క్యాపిటల్ ఇండియా లోన్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ కావూరి రామారావు మాట్లాడుతూ సెక్టర్ లెండింగ్ రుణాలు ఫోకస్ చేస్తూ పర్సనల్ లోన్స్, వ్యాపారాభివృద్ధి కోసం రుణాలు ఇచ్చేందుకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఫిన్వెస్కో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల బిజినెస్ హెడ్ మర్రిపూడి చంద్రశేఖర్ మాట్లాడుతూ మా బ్రాంచిలో ఎన్‌సీడీ ద్వారా పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్స్ 9శాతం నుంచి 12 శాతం వరకు వడ్డీ పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫిన్వెస్కో జనరల్ మేనేజర్ షేక్.షర్మిల, రీజినల్ మేనేజర్ సయోద్ రెహమాన్, బ్రాంచి మేనేజర్ కె.రత్నారెడ్డి, గంటా శ్రీనివాసరావు, ప్రభాకర్, ఆనంద్ ఉన్నారు.

## ఉద్యోగులకు ఐఆర్ 29శాతం ప్రకటించాలి

**ఏపీ జీఈఎ గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా**




విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ నెల 11న జరిగే రాష్ట్ర క్యాబినెట్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు ఐఆర్ 29శాతం ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ) గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక మెడికల్ కాలేజీ నందు ఉన్న ఏపీ జీఈఎ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చాంద్‌బాషా మాట్లాడుతూ పీఆర్‌సీ కమిషన్ వేసి సుమారు 5సంవత్సరాలు గడిచినా నేట ఇవరకు ఐఆర్ ప్రకటన చేయకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఐఆర్‌పై క్యాబినెట్‌లో చర్చించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కెవీఎస్ శివారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కె.రవికుమార్, నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నగరశాఖ సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లా షాఖాదిరి తదితరులు ఉన్నారు.


**JKC College** (Autonomous), Guntur-6

Accredited 'A' Grade by NAAC, Sponsored by Nagarjuna Education Society

Website: www.jkcc.ac.in Contact No: 0863-2351062

**Admission Notification for Category 'B' and Left Over seats under Category A in MCA**

Applications are invited from eligible candidates for admission into I **MCA** for the academic year 2023-24. Applications can be downloaded from the website **www.jkcc.ac.in.** Applications are also available in the college office. Filled in applications with relevant certificates should be submitted in the College Office on **13-12-2023** i.e. date of admission at 10.00 a.m.

| Programme | Schedule of Admission | Category 'B' Seats | Spot Admissions |
|---|---|---|---|
| MCA | 13-12-2023 | 36 | Against Vacant Seats |

Guntur 07-12-2023

J. MURALI MOHAN
Secretary & Correspondent



**పొన్నూరు పురపాలక సంఘము**

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

ఆర్.సి.నెం.227/2022/ఇ1 తేది : 08-12-2023

పొన్నూరు పురపాలక సంఘ పరిధిలో ప్రభుత్వ నిధులు అయిన గడప గడప మన ప్రభుత్వం నుండి 9 పర్కులు మరియు జనరల్ ఫండ్ నుండి 4 పర్కులు నిర్వహించుటకు గాను అర్హత గల సివిల్ కాంట్రాక్టర్ల నుండి పనులు చేయుటకు ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్లు దాఖలుకు ఆహ్వానించడమైనది. **1.** బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడింగ్ ప్రారంభ తేది **08-12-2023,** సమయము సా॥4.00ని॥ల నుండి, **2.** బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడింగ్ నకు చివరి సమయము **తేది.15-12-2023, సా॥4.00 ని॥ల** వరకు మరియు **3.** టెండర్లు ఓపెనింగ్ **తేది.15-12-2023,** సా॥4.30 ని॥లకు మిగతా వివరములకు **www.tender.eprocurement.gov.in** వెబ్‌సైట్‌ను చూడగలరు.

సం/- కమిషనరు
పొన్నూరు పురపాలక సంఘం



**బహిరంగ ప్రకటన**

నా క్లయింటు అయిన గుంటూరు సిటి, నగరంపాలెం, గోరిల్ రోడ్డు, రఘురామ్‌నగర్, డోరు నెం.26-14-146రు కాపురస్తులు షేక్ మస్తాన్‌వలి గారి కుమారుడు షేక్ బాజి గారి నంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది.

నా క్లయింటు పేరిట గుంటూరు సిటి, పందిరీపురం ఏరియా బాపతు టియస్ నెం.4/3 నందలి 122 చదరపు గజముల స్థలము అందలి డోరు నెం.5-84-6రుగా గల ఇల్లు కలదు. సదరాస్తి నా క్లయింటు పేరిటకు ది.09-03-2023న గంటెల విశ్వనాథం, రెడ్డి వెంకట దుర్గ నాగలక్ష్మి గార్ల నుండి విక్రయ దస్తావేజు నెం.396/2023 రుగా మందడం సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన రీత్యా సంక్రమించబడినది. కాగా సదరు దస్తావేజునకు లింకు దస్తావేజులు అయిన ద.నెం.767/1986, ద.నెం.1269/1954 ఒరిజినల్స్‌ను ది.01-12-2023న నా క్లయింటు గుంటూరు జిల్లా రిజిష్ట్రారు ఆఫీసుకు ఇ.సి. నిమిత్తం వచ్చి ఆఫీసు బయట ఉన్న జిరాక్సు సెంటర్‌లో ఫొటోస్టాట్ తీయించుకుని మరలా ఆఫీసు ప్రాంగణంలోని మీసేవ వద్దకు వెళు చుండగా ఎక్కడో పోయినవి.

కావున సదరు దస్తావేజులు ఎవరికైననూ దొరికిన యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ అందజేసిన యెడల నా క్లయింటు నుండి తగిన పారితోషికం ఇవ్వబడునని తెలియజేయడమైనది. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురితమైన తేది నుండి 15 రోజులలోగా తెలియజేయగలరు.

సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్, కొబ్బాల్డీపేట, గుంటూరు. సెల్ నెం. 93941 55522



**Notice**

IN THE COURT OF THE HON'BLE II ADDL.. DIST. JUDGE: GUNTUR
M.V.O.P.No: 973 / 2022

Between:
Gudavalli Prasanthi ... Petitioner
And
Suresh Vadapalli & Others ... Respondents

To, R-5:Devarakonda Hima Bindu, D/o.Devarakonda Jaya Rao, R/o.Ananda Pet, Guntur.

పై నెంబరు O.P.లోని పిటిషనరు యాక్సిడెంటుకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో 5వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:22-12-2023కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీకోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

( శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 22-12-2023

కొప్పాకుల నారాయణ, కె.వి.వరలక్ష్మి, పిటీషనర్ తరపు అడ్వకేట్స్, గుంటూరు, సెల్ : 94406 52854



**పాస్‌పోర్ట్ పోయినది**

గుంటూరు సిటి, గోరంట్ల, ఆఫీసర్స్ కాలనీ 2వ లైను, సాయి స్వాతి ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నెం.402రు కాపురస్తులు వెంకట కృష్ణారావు దాసరి గారి కుమారుడు సాయి భార్గవ్ దాసరి (సెల్ : 8555960368) అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం.R2807577 ఒరిజినల్‌ను ది.02-12-2023న నా ఇంటి వద్ద బైకుపై గోరంట్ల సెంటర్‌కు ఫొటోస్టాట్ నిమిత్తం వెళ్లుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పోయినది. ఎవరికైనా సదరు పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

# విశాలాంధ్ర పల్నాడు జిల్లా

## అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షలను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-అమరావతి:** అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షలను జయప్రదం చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నియోజవర్గ గౌరవ అధ్యక్షులు మునుగోటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం అమరావతిలోనే ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు అమరావతిలోనే బస్టాండ్ సెంటర్లో బిఆర్ అంబేద్కర్ విగ్రహ సమీపంలో అగ్రిగోల్డ్ బాధితుల ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ దీక్షలకు అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావుతో పాటు అగ్రిగోల్డ్ రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగించే ఈ దీక్షలకు అగ్రిగోల్డ్ బాధితులు సకాలంలో హాజరుకావాలని కోరారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణతో పాటు వెంకటేశ్వర్లు, కొటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 'హోమ్ ఫర్ ఎల్డర్స్ విత్ స్పెషల్ నీడ్స్' భవనానికి శంకుస్థాపన

**విశాలాంధ్ర- గుంటూరు :** గుంటూరు మల్లి కార్జునపేట 3వ లైన్‌లో గల సెయింట్ ఆన్స్ మనోవికాస కేంద్ర స్కూల్‌లో 'హోమ్ ఫర్ ఎల్డర్స్ విత్ స్పెషల్ నీడ్స్' భవనానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన న్యాయవాది మాజేటి లక్ష్మీ మాట్లాడుతూ పాఠశాలతో, అక్కడి పిల్లలతో తనకు మంచి అనుబంధం ఉందని అన్నారు. ప్రత్యేక అవసరాలలో ఉన్న పెద్దలకు అవసరమైన భవన శంకుస్థాపన కార్యక్రమంలో తాను పాల్గొనటం, భవన నిర్మాణానికి అవసరమైన వాటిని తాను సమకూర్చటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి

**విశాలాంధ్ర-పొన్నూరు :** ఇటీవల కురిసిన మిచౌంగ్ తుఫాను ప్రభావం వలన గ్రామాల్లో నీరు నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అంటు రోగాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి కుసుమ కుమారి అన్నారు. మండల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం గ్రామ కార్యదర్శుల ప్రత్యేక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దోమల నివారణకు మురుగు కుంటలలో ఆయిల్ బాల్స్, క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయించాలని సూచించారు. గ్రామ ప్రధాన రోడ్ల వెంబడి వ్యర్థాలను వేయకుండా కట్టడి చేయాలని కార్యదర్శులను హెచ్చరించారు. ఆగస్టు 15 నుంచి గ్రామాల్లోని ఇంటి పన్ను తదితర పన్నులను డిజిటల్ పేమెంట్ ద్వారా చెల్లించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. తెనాలి డివిజన్ డి ఎల్‌పిఓ స్వరూపారాణి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిమ్మగడ్డ లక్ష్మీప్రసాద్ వర్ధంతి

**విశాలాంధ్ర-మాచర్ల :** సత్యసాయి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నిమ్మగడ్డ లక్ష్మీ ప్రసాద్ వర్ధంతి శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి విద్యా విహార్‌లోని లక్ష్మీ ప్రసాద్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ అక్కినేని అనిల్ మాట్లాడుతూ నిమ్మగడ్డ లక్ష్మీ ప్రసాద్ సత్యసాయి సేవా సమితి ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేశారన్నారు. సత్యసాయి విద్యావిహార్ ను ఏర్పాటుచేసి పేద విద్యార్థులకు ఉచితంగా ఇంగ్లీష్ మీడియంతో పాటు ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉచిత వైద్యాన్ని అందించటం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో సత్యసాయి విద్యా విహార్ ప్రిన్సిపాల్ రమాదేవి, మధురవాణి, డాక్టర్ బ్యుంగా లక్ష్మీప్రసన్న, నిమ్మగడ్డ సురేఖ, సేవకులు మెట్టు గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-దుర్గి :** మండల పరిధిలోని ధర్మవరం సర్పంచి, పార్టీ నాయకులు గంగారపు లక్ష్మీ వెంకటరెడ్డి నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం ధర్మవరం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన నూతన గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొని, నూతన గృహాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచి వెంకటరెడ్డి, పార్టీ నాయకులతో ముచ్చటించారు.

## క్రీస్తు చూపిన మార్గము ఆచరణీయం

: ఎమ్మెల్యే గోపి రెడ్డి

**విశాలాంధ్ర-రొంపిచర్ల:** ఏసుక్రీస్తు చూపిన మార్గము ఆచరణీయమని నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రొంపిచర్ల లో శుక్రవారం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డికి పాస్టర్లు ఘనంగా స్వాగతం పలికారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించాలని అన్నారు. అనంతరం సెమీక్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షులు పడాల శివారెడ్డి, వైసిపి నాయకులు గుండాల వెంకటేష్, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఆంధ్ర ఎంఆర్‌పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాలవ రవి, పాస్టర్లు పాల్గొన్నారు.

## అహంకారంతో విర్రవీగితే ప్రజలే బుద్ధి చెబుతారు

**విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్:** ప్రజలు తమ జీవన ప్రమాణాలు మెరుగుపరచుతారనే ఆకాంక్షతో అధికారన్నీ అప్పగిస్తే, వాటిని గాలికి వదిలేసి అహంకారంతో విర్రవీగేవారికి తెలంగాణ ప్రజలు గట్టి బుద్ధి చెప్పారని రేపు ఇది ఆంధ్రప్రదేశ్‌లో రిపీట్ అవ్వబోతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరు 43వ డివిజన్ లోని సుగాలి కాలనీలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు కు గ్యారెంటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్ముల వీరాంజనేయులు, కొమ్మినేని కోటేశ్వరావు, మద్దిరాల మ్యాని, మానం పద్మ శ్రీ ఉన్నారు.

## అగ్రిగోల్డ్ కస్టమర్స్ సమస్యలను పరిష్కరించాలి

**విశాలాంధ్ర వినుకొండ :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వారి సమస్యను వెంటనే పరిష్కరించా లని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరిం చాలని జరుగుతున్న సత్యాగ్రహ దీక్షలలో భాగంగా శుక్రవారం నాడు వినుకొండ పట్టణంలోని శివయ్య స్తూపం వద్ద అగ్రిగోల్డ్ బాధితులతో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరిగిన సత్యాగ్రహ దీక్షా శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి 2019 ఎన్నికల్లో తాను అధికారంలోకి వస్తే అగ్రిగోల్డ్ బాధితులకు వారికి రావాల్సిన నయా పైసాతో సహా మొత్తం వారు కట్టిన డబ్బు ప్రభుత్వం ద్వారానే ఆరు మాసాల్లోగా చెల్లిస్తానని, అగ్రిగోల్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకుంటామని, ఎవరైతే ఈ సంస్థకు డబ్బులు కట్టి మోసపోయి ఆత్మహత్యల పాలయ్యారో వారందరికీ పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా రూపంలో పూలల్లో పెట్టి ఇస్తానని అనేక బహిరంగ సభలలో అగ్రిగోల్డ్ కస్టమర్స్‌కు హామీ ఇచ్చా రని కానీ మూడు సంవత్సరాల తర్వాత పదివేల నుండి 20వేల రూపాయల లోపు వారికి మాత్రమే అర కొరగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈనెల 18వ తేదీన కలెక్టరేట్ల వద్ద బాధితులు వారి బాధలు తెలుపుచూ అర్జీలు ఇవ్వడం జరుగుతుందని అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే తదుపరి కార్యాచరణ అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు రాష్ట్ర కమిటీ నిర్వహించి వెంటనే కార్యాచరణ ప్రకటించడం జరుగు తుందని పోరాట కార్యక్రమాలకు బాధితులు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా,రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, అగ్రిగోల్డ్ యూనియన్ నాయకులు షేక్ సైదా వలి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీ మేరకు మాట నిలబెట్టుకొని బాధితులకు డబ్బు చెల్లించా లన్నారు. అగ్రిగోల్డ్ స్థిర ఆస్తులు 40,000 వేల కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నాయని ప్రభుత్వం వాటిని స్వాధీన పరుచుకొని లేదా వేలం వేసుకుని బాధితుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ దీక్ష కార్యక్రమాలలో వినుకొండ ఏరియా అగ్రిగోల్డ్ అసోసియేషన్ నాయకులు షేక్ సైదావలి, సంద్రపాటి సైదా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిన్న బోయిన వెంకటేశ్వర్లు, వినుకొండ మండల కార్యదర్శి బూదాల సాగర్, పూట్ల రామారావు, ఎఐ యస్ యఫ్ శశి కుమార్, సూరే అప్పారావు, షేక్ మస్తాన్, సోడాల సాంబయ్య, అఖిల్, శ్రీనివాస్,సిరిపల్లి రంగమ్మ, నాగలక్ష్మి, వెంకటమ్మ, నారాయణమ్మ, పద్మావతి, రవణమ్మ, సువార్త, కాశమ్మ పాల్గొన్నారు.

## అర్హత కలిగిన పౌరునికి ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు

- కలెక్టర్ వేణుగోపాల రెడ్డి

**విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్:** భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును అనేక విధాలైన అవగాహన కార్యక్రమాల ద్వారా గుంటూరు జిల్లాలో అర్హత కలిగిన పౌరునికి ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసు కుంటున్నా మని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 లో భాగంగా జిల్లాలోని నోడల్ ఆఫీసర్స్, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులతో యువ ఓటర్ల నమోదు కొరకు స్వీప్ ప్రోగ్రామ్ పై గుంటూరు కలెక్టరేట్ నుండి రమేష్ హాస్పిటల్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారితో కలసి జెండా ఊపి ప్రారం భించడం జరిగింది. ర్యాలీ అనంతరం రమేష్ ఆసుపత్రి కూడలి వద్ద మానవ హారంగా ఏర్పడి ఓటు హక్కుపై నినాదాలు చేయడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్పెషల్ సమ్మరీ రివిజన్ జరుగుతుందని ముఖ్యంగా ఈ సంవత్సరం జరిగే సమ్మరీ రివిజన్ ప్రత్యేకత ఏమిటంటే 2024 మార్చి, ఏప్రిల్ మాసాలలో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయని, ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని, ఒక్కరూ కూడా మిగిలి పోకూడదన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు లేదా 2024 జనవరి 1 కి 18 సంవత్సరలు నిండబోతున్న వారు, అలాగే ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1కు 18 సంవత్సరాలు నిండబోతున్న వారిని (ప్రాస్పెక్ట్ ఓటర్లను) ఓటరుగా నమోదు చేయడం ప్రధాన ఉద్దేశమన్నారు. విద్యార్థి, విద్యార్థినిలు తమ ఓటు హక్కును ఎన్రోల్ చేసుకోవటమే కాకుండా వారి చుట్టు ప్రక్కల ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా ఓటు హక్కు కల్పించే విధంగా, అలాగే నమోదు అయిన తరువాత ఓటింగ్ రోజున ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చంద్ర శేఖర రావు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సి.హెచ్ సువార్త, డ్వామా పి.డి వెంకట శివరామి రెడ్డి, గ్రౌండ్ వాటర్ ఎ.డి వందనం, అదనపు కమీషనర్ శివ జ్యోతి, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీకర్, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) కే.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

**విశాలాంధ్ర-పొన్నూరు:** దీర్ఘకాలికంగా నిలిచిపోయిన పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షులు కె.బసవలింగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొన్నూరు, కాకుమాను, పొన్నూరు టౌన్ మండల శాఖల శుక్రవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కె.బసవలింగారావు మాట్లాడుతూ 149 నెలల డీఏ బకాయులు చెల్లించాలని, సరెండర్ లీవ్ ఎన్కేషమెంట్ బిల్స్ రెండు సంవత్సరాల క్రితమే పాస్ అయి నేటికీ చెలించలేదని సదరు డబ్బులకు గత ఆర్థిక సంవత్సరంలో ఆదాయపు పన్ను సైతం చెల్లించడం జరిగిందన్నారు. ఏపీజీఎల్ఐ, పీఎఫ్ రుణాలు చెల్లింపులు 6 నెలలుగా ఆగిపోయి దాచుకున్న సొమ్ము అవసరాలకు ఉపయోగపడుట లేదన్నారు. 11వ పీఆర్సీ బకాయిల చెల్లింపులు ఎప్పుడు ఇస్తారో తెలియదన్నారు. సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగులకు 90 శాతం చెల్లించే సొమ్ము చెల్లిస్తారో లేదో గందరగోళ పరిస్థితులు ప్రస్తుతం ఉన్నాయన్నారు. 12వ పీఆర్సీ జులై 2023 నుండి మధ్యంతర భృతి ప్రకటించి అమలు చేయాలని కానీ కేవలం కమిషన్ నియమించి ఐఆర్ ఊసే లేదన్నారు. స్కూల్ గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో పాఠశాలలో కరెంట్ బిల్స్ తడిసి మోపిడవుతుందన్నారు. పాఠశాలలకు కరెంట్ లైన్ కనెక్షన్ తొలగిస్తామని విద్యుత్ అధికారులు బెదిరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు చెల్లించవలసిన మొత్తం బకాయిలు వెరసి 30 వేల కోట్ల రూపాయల పైబడి ఉన్నాయన్నారు. నవంబర్ చెల్లించాల్సిన నవంబర్ నెల జీతం 8వ తేదీ వచ్చిన 90 శాతం ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఇంతవరకు జమకాలేదన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాలీద్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు తోడు జీఓ 117తో పాఠశాల విద్యారంగం కుదేలయందన్నారు.

ఉపాధ్యాయుల, పాఠశాలల మనుగడకు గొడ్డలి పెట్టుగా ఉన్న జీఓ 117 రద్దు చేయాలన్నారు. అశాస్త్రీయమైన సిలబస్‌తో ఒక ప్రక్క ఉపాధ్యాయులు సతమతం అవుతూ ఉంటే విద్యాశాఖ అధికారుల నిరంకుశ వైఖరితో విద్యార్థుల ముందు ఉపాధ్యాయులు అవహేళన పడుతున్నారన్నారు. జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఏపీటీఎఫ్ పొన్నూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.వెంకయ్య, మండల పట్టణశాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎంఎం ఖుద్దుస్, జోగేశ్వరరావు, రాజా, రామాంజనేయులు, రాజేష్, అన్వర్, శ్రీనివాసరావు, వెంకటరత్నం, మురళి, విజయ బాబు, నూరుద్దీన్, నరేంద్ర, కిశోర్ పాల్గొన్నారు.

## నేడు అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్ష

**విశాలాంధ్ర-చిలకలూరిపేట:** ఆర్థిక, మానసిక ఒత్తిడులకు గురవుతున్న అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే డిపాజిట్లను ఇప్పించి సీఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కె.మంత్రునాయక్, సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామ సుబ్బాయమ్మ అన్నారు. పట్టణంలో సీపీఐ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ మోహనరెడ్డి పాదయాత్రలో అగ్రిగోల్డ్ బాధితులకు అధికారం చేపట్టిన ఆరు నెలల్లోగా వడ్డీతో సహా డిపాజిట్లను చెల్లించి, పూర్తి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని, కానీ మూడున్నర లక్షల మందికి కేవలం రూ. 96 కోట్ల మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొన్నారని విమర్శించారు. బాధితులు ఎంతో ఆశగా చూస్తున్నారని, తక్షణమే న్యాయం చేయాలని కోరారు. అగ్రిగోల్డ్ సంస్థ దివాలా తీసినట్టు యాజమాన్యం ప్రకటించడంతో ఏజెంట్లు, ఖాతాదారులు అనేకమంది ఆత్మహత్యల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 4 నుండి 11వ తేదీ వరకు ప్రతి నియోజకవర్గంలో ఒక్కరోజు చొప్పున అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షను ఏర్పాటు చేశామని, ఇందులో భాగంగా చిలకలూరిపేట పట్టణంలో డిసెంబర్ 9వ తేదీ దీక్ష ఉంటుందన్నారు. సీపీఐ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసే ఉదయం 10 గంటలకు దీక్షను అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని, ఈ దీక్షలో అన్ని పార్టీలు, ప్రజా సంఘాలకు చెందిన నాయకులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ సభకు అగ్రిగోల్డ్ బాధితులు, ప్రజాస్వామిక వాదులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, అసోసియేషన్ నాయకులు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## కొండవీటి వాగు ఉధృతికి నిండా మునిగిన రైతులు

**విశాలాంధ్ర-తుళ్లూరు :** ఐదు ఎకరాలలో బీరలు సాగు చేశాను. కోతకు వచ్చే సమయంలో తుఫాన్ కారణంగా కొండవీటి వాగు పొంగి చేలోకి పెద్దఎత్తున నీరు చేరింది. నీరు ముందుకు కదలకపోవడంతో బీర పూత రాలిపోయింది. కాసిన బీరకాయలు పాడైపోయాయి. ఎకరానికి రూ.50 నుంచి రూ.60 వేలు వరకు నష్టం భరించాలి. మంగళగిరి నియోజకవర్గం నీరుకొండకు చెందిన ఎస్.శ్రీనివాసరావు అనే రైతు ఆవేదన ఇది. శ్రీనివాసరావు తుళ్లూరు మండలం పెదపరిమి రెవెన్యూలో బీర పంటను సాగు చేస్తున్నాడు. అధికారులు గానీ, ప్రజాప్రతినిధిలు గానీ పంటల వైపు కన్నెత్తి చూడలేదని వాపోయాడు. కొండవీటివాగు పొంగి తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాల రైతాంగానికి దుంఖదాయినిగా పేరొందిన కొండవీటివాగు ఉధృతికి పంటపొలాలు, కూరగాయల తోటలు నీట మునిగిపోయాయి. దీంతో కోట్లాది రూపాయిల పంట నష్టం వాటిల్లింది. మిచౌంగ్ తుఫాన్ కారణంగా కొండవీటి వాగు ఉప్పంగిన కారణంగా తాడికొండ, తుళ్లూరు, మంగళగిరి నియోజకవర్గాల పరిధిలో పంట నష్టం వాటిల్లింది. నీరు ముందుకు ప్రవహించే వీలులేక పోవడంతో పత్తి, మిర్చి, మినుము, పుల్ల శెనగ తదితర పంటలు ఉరకెత్తుతున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం కొండవీటి వాగు కారణంగా సుమారు 13 వేల ఎకరాల పంట నష్టం వాటిల్లుతున్నట్లు అంచనా. దశాబ్దాలుగా తుఫాన్‌లు, అధిక వర్షాలతో కొండవీటి వాగు పొంగి పంటలను ముంచెత్తుతోంది. పెదపరిమిలోని కోటేళ్ళ వాగు, చీకటి వాగు, నీరుకొండ వాగు, తాడికొండ మండలంలోని కంతేరు-తాడికొండ మధ్య ఎర్ర వాగులు పొంగడం వల్ల పంట నష్టంతో పాటు వాగులు పొంగి ప్రాణనష్టం, రవాణా వ్యవస్థ స్తంభించడం జరుగు తోంది. పంట నష్టం జరిగినప్పుడు అధికారులు, ప్రభుత్వం నామమాత్రంగా పంట నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని రైతులు మండిపడుతున్నారు. గత ప్రభుత్వంలో కొండవీటి వాగు వరద నీటిని కృష్ణా పశ్చిమ డెల్టా కాలువలోని పంపడానికి ఎత్తిపోతల పథకం నిర్మాణం చేపట్టింది.

## ఓటర్ వెరిఫికేషన్ అవగాహన కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : కమిషనర్

**విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్:** గుంటూరు నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గ ఓటర్లు ఈవిఎం, ఓటర్ వెరిఫికేషన్, పేపర్ ఆడిట్ పై జిఎంసి ఏర్పాటు చేసిన అవగాహన కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈ.ఆర్.ఓ. కీర్తి చేకూరి తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కేంద్రాన్ని ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎం), ఓటర్ వెరిఫికేషన్, పేపర్ ఆడిట్‌పై అవగాహన కల్గించడానికి జిఎంసి ప్రధాన కార్యాలయం, బృందావన్ గార్డెన్స్ లోని సర్కిల్ కార్యాలయాల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అవగాహన కేంద్రాల్లో శిక్షణ పొందిన సిబ్బంది ఆఫీస్ పని వేళల్లో అందుబాటులో ఉండి ఈవిఎం ద్వారా ఓటు వేయడం, సరి చూసుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్గిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఈ.ఆర్.ఓ., అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివ జ్యోతి, ఏఈఆర్‌ఓలు సి.హెచ్. శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, మేనేజర్ శివన్నారాయణ పాల్గొన్నారు.

## ఓబీసీ మహిళా మండలి నూతన కమిటీల నియామకం

**విశాలాంధ్ర-మాచర్ల:** మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని ఓబిసి మహిళా మండలి పల్నాడు జిల్లా అధ్యక్షులు గంజర్ల ఆదిలక్ష్మి కోరారు. స్థానిక ఓ బి సి కార్యాలయంలో శుక్రవారం బీసీ నాయకుల నూతన కమిటీల నియామకం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులకు ఆమె నియామక పత్రాలను అందజేశారు. ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రతి మహిళ హక్కుల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. గురజాల నియోజకవర్గం అధ్యక్షురాలిగా బత్తుల విజయ, మాచర్ల నియోజకవర్గం అధ్యక్షులుగా షేక్.నజీర్ భాష, పట్టణ అధ్యక్షుడిగా వేముల బాలకృష్ణ, మండల అధ్యక్షురాలుగా దోమతోటి కృష్ణకుమారిని నియమించినట్టు ఆమె పేర్కొన్నారు.

## రైతులను ఆదుకోవాలి

**విశాలాంధ్ర-తాడికొండ :** తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మండల కేంద్రమైన తాడికొండకు చెందిన రైతులు స్థానిక తహశీల్దార్ ఫణీంద్రకు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. తుఫాను కారణంగా పత్తి, వరి, మినుము మొదలైన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఫణీంద్ర మాట్లాడారు. ఈ నెల 10వ తేదీ నుంచి పంటల వివరాలను సేకరించటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం పంట నష్టాన్ని అంచనా వేయటం జరుగుతుందన్నారు. అక్కదేవతల చెరువులో భూములు సాగు చేసుకుంటున్నా దళితులకు కూడా న్యాయం జరిగే విధంగా అధికారులతో మాట్లాడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## కేంద్రం స్పందించే వరకు నిద్ర లేవని ముఖ్యమంత్రి

**విశాలాంధ్ర-గుంటూరు :** ఆంధ్రప్రదేశ్‌లోని తుఫాను నష్టం బాధితులకు కేంద్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించే వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కనీసం స్పందించకపోవడం శోచనీయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం రూ.493.60 కోట్లు తక్షణ సహాయం అందించిందని, ముఖ్యమంత్రి శుక్రవారం నామకార్థకంగా పరామర్శించారన్నారు.

**ఇంటి లింకు డాక్యుమెంట్లు పోయినవి**

పాలకుర్తి నీలావతి, భర్త నాగేశ్వరరావు అను నేను పల్నాడు జిల్లా, మాచర్ల మండలం, మాచర్ల పట్టణ నివాసినైయున్నాను. అయితే నేను హక్కుదారురాలునిగా ఉన్న డాక్యుమెంట్ నెంబర్ 2530/2010గా గల ఇంటి లింకు డాక్యుమెంట్లు, గత నెల 10వ తేదీన మాచర్ల నుండి పిడుగురాళ్లకు బస్ లో వెళుతుండగా కనిపించకుండా పోయినవి. ఎంత వెతికినను కనబడటం లేదు. ఎవరికైనా దొరికిన యెడల సెల్ నెం: 9492060985కు తెలియజేయగలరు.

## ఎత్తిన జెండా దించకుండా ఏకతాటిపై ముందుకు సాగండి

ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపు

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** ఎన్నికలయ్యేంత వరకు ఎత్తిన జెండా దించకుండా ఏకతాటిపై ముందుకు సాగాలని ప్రభుత్వ విప్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని అప్పిరెడ్డి కార్యాలయంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్పొరేటర్లు, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌ఛార్జులు, క్లస్టర్ మండల అధ్యక్షులు, బస్సుయాత్ర ఇన్‌ఛార్జులు, గృహసారధుల సమావేశం శుక్రవారం జరిగింది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో ఈ నెల 24వ తేదీ లోపు వై ఏపీ నీడ్స్ జగన్'కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అందరూ బాధ్యతలు పంచుకుని సమిష్టిగా ముందుకు సాగాల్సి ఉందన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బూత్ లెవెల్ నుంచి పార్టీని మరింత బలోపేతం చేసే దిశలో క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. సమావేశంలో ఏఎంసీ ఛైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌ఛార్జులు, క్లస్టర్ మండల అధ్యక్షులు, బస్సుయాత్ర ఇన్‌ఛార్జులు, గృహసారథులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రఫీ నూతన విభాగం ప్రారంభం

**విశాలాంధ్ర-మంగళగిరి :** ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిప్లొమా ఇన్ ఫోటోగ్రఫీ కోర్సు నూతన విభాగంను శుక్రవారం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ప్రారంభించారు. ఈ కోర్సులో ఇప్పటికే 30 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. ఏడాది నిడివి గల ఈ కోర్సు చేసిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ఈ కోర్సులను ప్రారంభించినట్లు వీసీ పేర్కొన్నారు. ఫోటోగ్రఫీ అనేది అభిరుచి గల కోర్సుగా వీసీ అభివర్ణించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీలో పితామహునిగా పేరుందిన ప్యారిస్‌కు చెందిన డాక్ రే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఫోటోగ్రఫీలో ఉన్న ఆధునిక టెక్నాలజీలు, ఫోటోగ్రఫీ ప్రారంభం నుంచి నేటి వరకు వచ్చిన మార్పులపై ఏర్పాటు చేసిన పోస్టర్ ఎగ్జిబిషన్ వంటి అంశాలపై విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ జి.అనిత వీసీ రాజశేఖర్‌కు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్ స్వరూపారాణి, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఈ.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన టీడీపీ, జనసేన నాయకులు

**విశాలాంధ్ర-తాడేపల్లి :** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో ఇప్పటంలో దెబ్బతిన్న అరటి, వరి పంట పొలాలను శుక్రవారం టీడీపీ, జనసేన ఇప్పటం గ్రామ పార్టీల అధ్యక్షులు శంకర్ శెట్టి పిచ్చయ్య, సాదు కొండలరావు ఆధ్వర్యంలో టీడీపీ తెలుగు రైతు గుంటూరు జిల్లా అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్‌రెడ్డి, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీడీపీ, జనసేన, పార్టీల తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, సామల నాగేశ్వ రరావు, టీడీపీ, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పర్యటించారు. కళ్ళం రాజశేఖర్‌రెడ్డి, చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం వల్ల వరితో పాటు పలు రకాల వాణిజ్య పంటలు పెద్ద ఎత్తున దెబ్బ తిన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కినేని సుబ్రహ్మణ్యం, తిరుమలశెట్టి కొండలరావు, బడే కోమలి, మునగపాటి మారుతీరావు, సాధు చంద్రశేఖర్, గంజి రమేష్, తిరుమలశెట్టి శ్రీధర్. తిరుమలశెట్టి నరసింహారావు, సింగంశెట్టి వెంకట్, పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వ్యక్తిపై దాడి

**విశాలాంధ్ర-తాడేపల్లి:** మద్యం మత్తులో బ్లేడ్‌తో వ్యక్తిపై దాడి చేశారు. తీవ్ర గాయాలతో ఉన్న సదరు వ్యక్తిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. బుజ్జి అనే వివాహిత తాడేపల్లిలో అద్దెకు ఉంటున్న ఇంటికి వచ్చి బట్టలు తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా విజయవాడకు చెందిన కిరణ్ అనే వ్యక్తికి, భర్త తిరుపతి రావు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. బుజ్జి భర్త తిరుపతిరావు పై ఆకస్మాత్తుగా కిరణ్ పదునైన బ్లేడ్‌తో దాడి చేయడంతో తీవ్ర గాయాలు పాలయ్యాడు. అనంతరం స్థానికులు ఆస్పత్రికి తరలించారు. భార్య బుజ్జి ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు విచారణ చేపట్టారు. విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి వచ్చి గంజాయి బ్యాచ్ ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నారని, వారిని గుర్తించడం కూడా కష్టంగా ఉందని ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేకంగా పోలీసుల నిఘా ఏర్పాటు చేస్తామని సిఐ మల్లికార్జునరావు తెలిపారు.

**P.N.C & K.R COLLEGE OF P.G COURSES**
Palnadu Road, NARASARAOPET. Palnadu Dist - 522 601.
Cell : 7993387917, 9848484202, 9290635556 www.pnckr.com.

**ADMISSION NOTIFICATION FOR MANAGEMENT QUOTA SEATS "CATEGORY-B" IN M.B.A. FOR 2023-2024**

Applications are invited for **MBA** programme **under Category "B" (Management Quota)** for the academic year 2023-2024

| Sl.No. | Branch | Intake | "B" Category Seats (30%) |
|---|---|---|---|
| 1 | M.B.A | 60 | 18 |

Applications can be downloaded from our College website **www.pnckr.com** (or) directly obtained from the college administrative office at Narasaraopet, free of cost on all working days. The last date for submission of filled in applications are **11-12-2023(Monday).** The eligibility for admission will be as per the Government Order.

The Processing Fee for APICET Qualified Candidates is Rs.1200/- and Not Qualified Candidates is Rs.1600/-

Place : Narasaraopet
Date :06-12-2023

**- Dr. M.Prem Chand, M.D., D.M.**
Secretary & Correspondent

**P.N.C & K.R. COLLEGE OF P.G. COURSES**
Palnadu Road, NARASARAOPET. Palnadu Dist - 522 601.
(Approved by AICTE, Affiliated to ANU)
Cell : 7993387917, 9848484202, 9290635556 www.pnckr.com.

**Spot Admissions (CAT - A) in MBA for 2023-24**

The Leftover vacant seats will be filled by the college on **11-12-2023 (Monday) at 10.30 am** as per the guidelines issued by the Chairman, **APSCHE.**

All the candidates who are willing to join into **MBA Course** under **Spot Admissions** should attend with all original certificates including APICET Rank card, Hallticket, along with tution fee. The admissions made into the Course are Provisional and are subject to ratification by the chairman **APSCHE** as per the guidelines which are in vogue.

The Processing Fee for APICET Qualified Candidates is Rs.1200/- and Not Qualified Candidates is Rs.1600/-

Place : Narasaraopet
Date : 06-12-2023

**- Dr. M.Prem Chand, M.D., D.M.**
Secretary & Correspondent

## ప్రభుత్వ నిర్లక్ష్యం రైతులను ముంచింది

విశాలాంధ్ర - రేపల్లె : ప్రభుత్వ నిర్లక్ష్యం రైతులను నిండా ముంచిందని, షరతులు లేకుండా రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని నల్లూరుపాలెం, పోతుమేరక, కైతేపల్లి అడ్డరోడ్డు,వడ్డివారిపాలెం గ్రామాలలో తుఫాను కారణంగా వరి పంట నష్టపోయిన రైతులను శుక్రవారం ఆయన పరామర్శించారు.ఈ మేరకు నీటిలో నానుతున్న వరి పైరుకు చూసి విచారం వ్యక్తం చేశారు. తుఫాన్ వల్ల రైతులపై మరింత అదనపు వ్యయభారం పడిందన్నారు.నీటిపారుదల శాఖ సకాలంలో డ్రెయినేజి పనులు పూర్తి చేసుంటే చాలావరకు రైతులకు ఇబ్బంది ఉండేది కాదన్నారు.ఎక్కడికక్కడ డ్రెయిన్లు పూడిక నిండి ఉండటంతో నీరు కదిలే పరిస్థితులు లేక పంటలకు మరింత నష్టం వాటిల్లిందన్నారు. పంట నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రామాంజనేయులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : ప్రభు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద గల సూర్యకాళీ ఫంక్షన్ ప్లాజాలో వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దైవజనుల సెమీ క్రిస్మస్ 2023 వేడుక నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగేశన ఫౌండేషన్ ద్వారా గత 8 సంవత్సరాల నుండి అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ నెల 19వ తేదీన గ్రాండ్ క్రిస్మస్ వేడుక విలియం బూత్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నామని అందరూ తప్పకుండ వచ్చి విజయవంతం చేయాలనాన్నరు. అనంతరం గ్రాండ్ క్రిస్మస్ వేడక గోడ ప్రతులను ఆవిష్కరించారు. దైవ జనులందరికి దుస్తులు పంపిణీ చేసి,కానుక అందజేశారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - చీరాల : పట్టణంలోని దండుబాటలో ఉన్న పంట కాలువలో మురికి నీరు కలవడంతో పంట పొలాలు సాగుకు పనికి రాకుండా పోతున్నాయని చీరాల బీఎస్పీ ఇంచార్జి గొర్రెపాటి రవికుమార్ అన్నారు. దండుబాటలో మురుగు నీటి సమస్య తీర్చాలని,చీరాల విలేకరులకు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని బిఎస్పీ ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. రవికుమార్ మాట్లాడుతూ దండుబాటలోని పంట కాలువలో మురుగు నీరు కలవడం వలన ఆ నీరు గేదేలు త్రాగటంతో గేదెలు చనిపోతున్నాయని,అధికారులు తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. గతంలో విలేఖరులకు ప్రత్యేక ఆఫీస్‌లు ఉండేవి పెద్దగా ఇబ్బందులు ఉండేవి కావు,కానీ ఇప్పుడు అడ్రెస్‌లేని ప్రయాణం మీడియా వారిదయ్యిందని,ప్రస్తుతం విలేఖరులు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురు ఉన్న డివైడర్ల మీద కూర్చోవటం చూస్తుంటే జర్నలిజం ఏస్థాయికి పడిపోయిందో అధికారులు ఆలోచించాలన్నారు. అధికారులు జర్నలిస్టులను గౌరవించి ప్రెస్ క్లబ్‌ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ కాటి మార్క్, జిల్లా జనరల్ సెక్రటరీ షైక్ బాజీ షరీఫ్,కలామ్, ఘోర తదితరులు పాల్గొన్నారు.

## బాధిత మత్స్యకారులందరికి సహాయం అందించండి

విశాలాంధ్ర - చీరాల : దేవుడు వరమిచ్చినా పూజారి అనుగ్రహించలేదన్న చందంగా అధికారుల తీరుందని తుఫాను వచ్చి తీవ్ర ఇబ్బందులు మత్స్యకారులు ఎదుర్కొంటుంటే సహాయం మాత్రం కొందరికే ఇచ్చారని వాడరేవు పంచాయతీ మత్స్యకారులు ఆరోపించారు. శుక్రవారం వాడరేవులో 450 కుటుంబాల మత్స్యకారులకు తుఫాను ఆర్థిక సహాయం అందించలేదని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. వాడరేవు మత్స్యకారులు మాట్లాడుతూ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లోని తుఫాను బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించమని నియోజకవర్గానికి రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తే వాడరేవులో ఉన్న బాధిత 500ల కుటుంబాలలో అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి కేవలం యాభై కుటుంబాలకు మాత్రమే ఆర్థిక సహాయం అందించారన్నారు. విషయం తెలుసుకున్న టీడీపీ ఇంచార్జి మద్దులూరి మాలకొండయ్య, జనసేన నాయకులు ఆమంచి శ్రీనివాసరావు అలియాస్ స్వాములు బాధితుల వద్దకు వచ్చి అండగా ఉంటామని ప్రభుత్వం బాధితులందరికి సహాయం చేసేలా జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరిద్దమని అధైర్య పడవద్దన్నారు. విషయం తెలుసుకుని అక్కడికి చేరుకున్న మండల తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు జరిగిన విషయమై విచారణ జరిపి బాధితులందరికి న్యాయం చేకూరేలా ఉన్నతాధికారులతో మాట్లాడుతామని తెలిపారు. బాధితులందరికి న్యాయం చేకూరేలా చూస్తామని మాట్లాడుతుండగా టిడిపి ఇంచార్జి కొండయ్య చరవాణిలో ఆర్డీవో సరోజినితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపగా మత్స్యకారుల నిరసన విరమించారు.

## ప్రతి ఒక్కరిలో ప్రతిభ దాగి ఉంటుంది

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటదని స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు యం. దేవేంద్ర అన్నారు. అంతర్జా తీయ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవాన్ని యద్దనపూడిలోని భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల కోటా లోనే ఉద్యోగం పొందాలని, ఉద్యోగం సాధించటంలో తన కష్టాలను వివరించారు. వారు తమ నైపుణ్యాలకు పదును పెట్టి తమకు నచ్చిన రంగంలో రాణించాలన్నారు. ఇక్కడి ప్రత్యేక అవసరాలు కల విద్యార్థులకు సహాయ సహకారాలు అందించటానికి ఎల్లప్పుడూ తాను సిద్ధంగా ఉంటా నన్నారు. ఆటల పోటీలు నిర్వహించి దేవేంద్ర గారు తీసుకు వచ్చిన బహుమ తులను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివపార్వతి, రావి శ్రీనివాసరావు,తేళ్ళ సుబ్బారావు,భవిత కేంద్ర శిక్షకులు, రజని,సురేఖ, కోటేశ్వరరావు, సిఆర్‌పిలు మస్తాన్ వలి, ప్రేమ్ కుమార్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక శాంతినగర్‌లో ఉన్న ఆదిఅపోస్తులు చర్చిలో శుక్రవారం డా బాబూరావు యాభై మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మరియదాస్, నయోమి, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్లలో సీఎం జగన్ ఆర్భాట పర్యటన

- రోడ్డుపైన దిగి.. రోడ్డుపైనే పరిశీలన
- రెడ్‌కార్పెట్ మీద నుంచి ముంపు పొలాలు చూసిన జగన్
- సీఎం ప్రసంగమే కానీ రైతుల గోడు విన్నది ఏమీ లేదు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : మిచౌంగ్ తుఫాను దాటికి నీట మునిగిన పొలాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు.ఇచ్చిన షెడ్యూల్ కంటే గంటకు పైగా లేటుగా వచ్చారు. బాపట్ల మరుప్రోలువారిపాలెం వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు చేరకుని అక్కడ తుఫాను దాటికి నీటమునిగిన పంట పొలాలు, జరిగిన నష్టం వివరాలతో కూడిన ఫోటోలను తిలకించారు. బాపట్ల నియోజకవర్గంలోని కర్లపాలెం మండలం పాతనందాయపాలెం సచివాలయ పరిధిలో ఉన్న కొత్తనందాయపాలెం గ్రామ పరిధిలో నీట మునిగిన వరి పంట పొలాలను పరిశీలించారు. సీఎం జగన్ పంటలను వీక్షించేలా రెడ్‌కార్పెట్‌తో స్టేజ్‌లను ఏర్పాటు చేయటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పంట పొలాల ఉన్న ప్రదేశంలో ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయటం విడ్డూరంగా ఉందని పలువురు వాపోతున్నారు. పొలాలను చూసిన అనంతరం జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం జగన్ చెప్పాలనకున్నదే ప్రసంగం ద్వారా చెప్పారే కానీ రైతుల చెప్పాలనుకున్నది ఏ మాత్రం వినలేదు. అనంతరం అక్కడ నుంచి నేరుగా బుద్దాం గ్రామం వద్ద నీట మునిగిన వరి పంట పొలాలను రెడ్‌కార్పెట్ స్టేజ్ మీద నుంచే పరిశీలించారు. ముందుగా సమాచారం ఇచ్చుకున్న వారితో కొంచెంసేపు మాట్లాడి నేరుగా హెలీప్యాడ్ వద్దకు చేరుకుని తిరిగి ప్రయాణం అయ్యారు. జాతీయ రహదారిపైనే దిగి జాతీయ రహదారిపై నుంచే పంటలను చూసి రైతులకు ఇచ్చే సాయం కంటే ప్రతిపక్షాలపై విమర్శలకే అధిక ప్రాధాన్యంగా సీఎం జగన్ ప్రసంగం సాగింది.

**- సీఎం జగన్ ప్రోగ్రాంలో రైతుల కంటే నాయకులే అధికం**

కర్లపాలెం మండలంలో వరద ముంపుకు గురైన పంటలను పరిశీలనకు వచ్చిన సీఎం జగన్ ప్రోగ్రాంలో రైతుల కంటే వైసీపీ నాయకులు, క్యాడర్ మాత్రమే అధికంగా కనపడ్డారు. పాతనందాయపాలెం వద్ద ఏర్పాటు చేసిన రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పార్టీ నాయకులు అధికంగా కనపడటం తీవ్ర చర్చకు దారి తీసింది. ముందుగా ఎంపిక చేసిన కొంతమందికి పాస్‌లు ఇచ్చి పంపించారే కానీ ఆయా ఏరియాల పరిధిలో ఉన్న నిజమైన రైతులకు అవకాశం లేదని విమర్శలు వెల్లువెత్తున్నాయి. ముఖ్యమంత్రి జగన్ ఆర్భాట పర్యటనే కానీ రైతుల పర్యటన కాదని రాజకీయ పక్షాలు విమర్శిస్తున్నారు.

# పంట నష్ట పరిహారం చెల్లింపులో ప్రభుత్వానికి చిత్తశుద్ధి అవసరం

**- సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ**

విశాలాంధ్ర - కొల్లూరు : తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి ఎకరానికి నష్ట పరిహారం చెల్లించే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి రైతంగాన్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. జిల్లాలోని కొల్లూరు మండలంలో శుక్రవారం మిచౌంగ్ తుఫాను వల్ల నష్టపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. సింగరకొండ మాట్లాడుతూ జిల్లాలో వేసిన పంట వందకి 90 శాతం నష్టం వాటిలిందని అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని చుట్టం చూపుగా వచ్చి పోతన్నరే తప్ప నష్ట పరిహారం విషయం లో స్పష్టమైన హామీ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. నిజంగా పంట నష్టపోయిన రైతులకు జరిగిన నష్టాన్ని ఏ విధంగా పూడ్చాలని ఆలోచన లేకుండా పేపర్ ప్రకటనలకు ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప ఏటువంటి నివారణ చర్యలు చేపట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. అధికారులు పంట పొలాల దగ్గరికి వెళ్లి పరిశీలించకుండా రైతు భరోసా కేంద్రాల వద్దకు వస్తే పంట ఎంత నష్ట పోయిందో చెప్తామని చెప్పి అధికారులు తమ చుట్టూ రైతులను తిప్పుకోవడం దుర్మార్గమని అన్నారు. గోరుచుట్టు పై రోకటి పోటులా రైతు పరిస్థితి ఉంటే ప్రభుత్వం ఉచిత ప్రకటనలతో పబ్బం గడుపుకుంటూ రైతులని మోసగించడందారుణం అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు రైతే వెన్నుముక, రైతే రాజు, రైతే అన్నదాత అని కపట మాటలతో అదే రైతులని నిట్ట నిలువునా మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం రైతులని నిజం గా ఆదుకునే ఉద్దేశ్యం ఉంటే పంట నష్ట పోయిన ప్రతి రైతుకి ఎటువంటి పక్షపాతం లేకుండా ఎకరానికి రూ. 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పునరా వాస కేంద్రాలలో ఏటువంటి మౌలిక వసతులు కల్పించ కుండా అధికారులు ప్రజాప్రతినిధులు నిమ్మక నీరు ఎత్తినట్లు వ్యవరించడం బాధితులపై వారికున్న కపట ప్రేమ ను ఎత్తి చూపుతుందని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు బావిరెడ్డి ప్రభాకర్, హరినాథ్, మేరికన ప్రభాకర్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**- సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్**

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఐ జిల్లా నాయకులు జేబి శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాపట్ల మండల పరిధిలోని అప్పికట్ల, గుడిపూడి, చుండూరుపల్లి, ప్రాంతాలలో తుఫాను ప్రభావం వలన నష్టపోయిన పంటలను శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి చేతికి వచ్చిన వరి పంటలు పూర్తిగా నష్టపోవడం జరిగిందన్నారు. కౌలు రైతులు వేల రూపాయలు అప్పులు తీసుకుని వ్యసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వరి పండిస్తున్న కౌలు రైతులకు రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వాణిజ్య పంటలు మిర్చి, పొగాకు, పత్తి, మినుములు, కంది పంటలు పండిస్తున్న రైతులకి రూ.40 వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. భారీ వర్షాలకు పూర్తిగా తడిసిపోయి నీట మునగడం వలన రైతన్నలకు అపార నష్టం వాటిల్లిన జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు త్వరితగతిన పంట నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వపరంగా అంద వలసిన సహాయాన్ని వెంటనే రైతులకు అందించ వలసిందిగా శ్రీధర్ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, దేవిడ్ ఉన్నారు.

## వరద నష్టం అపారం..రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల కోరుతున్నారు. యద్దనపూడి మండలంలో చిలుకూరువారిపాలెం ఇంజనంపాడు, యద్దనపూడి, గన్నవరం, పూనూరు, జాగర్లమూడి,, పోలూరు, తనుబొద్దువారి పాలెం, తదితర గ్రామాల్లో ఏడాది పొగాకు, శనగ పంటలు విస్తారంగా సాగు చేశారు. పొగాకు, శనగ పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. సహాయం చేసే వారి కోసం రైతులు దిక్కుతోచని స్థితిలో ఎదురుచూస్తున్నారు. అధికారులు గ్రామాల వారిగా రైతు వారి పంట నష్టం అంచనా వేయాలని రైతుల కోరుతున్నారు. మండలంలో శనగ పంట సుమారుగా 2275 హెక్టార్లు , పొగాకు 1330 హెక్టర్లు సాగు చేశారు . తుఫాన్ కారణంగా పంట నష్టం అంచనాలను రూపొందించి రైతులను వెంటనే ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## సీఎంకు పుష్పగుచ్ఛం ఇచ్చిన ఐజీ, ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : అతితక్కువ సమయంలో పటిష్ట భద్రతతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటనను బాపట్ల జిల్లా వకుల్ జిందాల్ విజయవంతంగా నిర్వహించారు. ఎస్పీ స్వయంగా హెలిప్యాడ్ ప్రాంతాన్ని, కాన్వాయ్ వెళ్ళు మార్గాన్ని పరిశీలించి ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులకు సూచనలు చేస్తూ , ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా సుమారు 1150 మంది పోలీస్ ఆధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించి ప్రశాంతమైన వాతావరణంలో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన విజయవంతం చేశారు. భద్రత ఏర్పాట్లను పరిశీలించడానికి బాపట్లకు వచ్చిన గుంటూరు రేంజ్ ఐజీ జి.పాలరాజు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.

# విశాలాంధ్ర బాపట్ల జిల్లా

## పంటల పరిశీలనకు వస్తున్న చంద్రబాబు

విశాలాంధ్ర- పర్చూరు: తుఫాన్ వలన నష్టపోయిన పంటలను పరిశీలించేందుకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు విచ్చేస్తున్నారని మండల అధ్యక్షులు షేక్ షంషుద్దీన్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని చెరుకూరు, రమణాయపాలెం, కొమర్నేనివారిపాలెం, పోతుకట్ల, వీరన్నపాలెం, ఉప్పుటూరు, పర్చూరు, బోడవాడ, అడుసుమల్లి, చిననందిపాడు గ్రామాలలో పంటలను పరిశీలించి గుంటూరు జిల్లా పెదనందిపాడుకు వెళ్ళతారని తెలిపారు. పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గోనాలని కోరారు. సమావేశంలో పార్టీనాయకులు కోడూరి శేషబ్రహ్మాచారి, మానం హరిబాబు, కొరిటాల సురేష్, ఏవీ కృష్ణ, కొండ్రగంటి శివ, షేక్ షాహీరా, లక్కిపోగు సుమన్, మామిడిపాక హరిప్రసాద్, పోపూరి శ్రీనివాసరావు, షేక్ గౌస్, హుస్సేన్, జీవన్, రామకృష్ణ, శివరామప్రసాద్, సాంబశివరావు ఉన్నారు.

## తుపాను కారణంగా దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన గరటయ్య

విశాలాంధ్ర-అద్దంకి : మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న రోడ్లను అద్దంకి మాజీ ఎమ్మెల్యే వైసీపీ సీనియర్ నాయకులు బాచిన చెంచు గరటయ్య శుక్రవారం పరిశీలించారు. తుపాను కారణంగా అద్దంకి చెరువుకొమ్ముపాలెం రోడ్డులోని పూర్తిగా దెబ్బతిని కోతకు గురైన నల్లవాగు చప్టాను, చినకొత్తపల్లి రోడ్డులో కోతకు గురైన చప్టాను గరటయ్య స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. చరవాణిలో అధికారులతో గరటయ్య మాట్లాడుతూ మండలంలో తుఫాన్‌కు దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులకు అంచనాలు తయారు చేయాలని సూచించారు. త్వరితిగతిన ప్రభూత్వం నుంచి నిధులు మంజూరు చేయించి రోడ్ల మరమ్మత్తులను పూర్తి చేయనున్నట్లు గరటయ్య తెలిపారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ గుజ్జల జగన్‌మోహన్‌రెడ్డి,స్దానిక వెసీపీ నాయకులు సందిరెడ్డి రమేష్,కోయి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతన్నను తక్షణమే ఆదుకోవాలి

విశాలాంధ్ర-అద్దంకి : మిచౌంగ్ తుఫాన్ ప్రభాంతో నష్టపోయిన రైతన్నను ప్రభూత్వం తక్షణమే ఆదుకోవాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం బల్లికురవ మండలంలోని నక్కబొక్కల పాడు, గుంటుపల్లి, అంబడిపూడి, కొమ్మినేనివారిపాలెం గ్రామాలలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే రవికుమార్ పరిశీలించి రైతులతో మాట్లాడారు. రవికుమార్ మాట్లాడుతూ తుఫాన్ సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని అసహనం వ్యక్తం చేశారు. నక్కబొక్కలపాడు గ్రామంలో డీకె భూములలో సాగు చేస్తున్న రైతులు తమ పంటలకు ఈక్రాప్‌లో నమోదు చేయలేమని వ్యవసాయాధికారులు చెబుతున్నా రని ఇప్పటికే పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడం జరిగిందని, తుఫాన్ కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిని ఏమిచేయాలో దిక్కుతోచనిస్దితిలో ఉన్నామంటూ రైతులు ఎమ్మెల్యే రవికుమార్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.

# పారదర్శకంగా ప్రతి రైతును ఆదుకుంటాం

**సీఎం వైఎస్ జగన్**

విశాలాంధ్ర - బాపట్ల : పారదర్శకంగా తుపాను వల్ల నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. బాపట్ల నియోజకవర్గంలో సీఎం జగన్ శుక్రవారం పర్యటించారు. మధ్యాహ్నం తిరుపతి నుంచి నేరుగా బాపట్ల మరుప్రోలువారి పాలెం వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద దిగారు. అక్కడ అధికారులు, నాయకులు స్వాగతం పలికారు. అక్కడే ఏర్పాటు చేసిన వరద ముంపుకు గురైన ఫోటోలను పరిశీలించారు. కలెక్టర్ రంజిత్‌బాషా వివరాలను సీఎంకు వివరించారు. అక్కడ నుంచి నేరుగా కర్లపాలెం మండలం పాతనందాయ పాలెం గ్రామంలో నీట మునిగిన మిర్చి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం అందించే సాయం వివరాలను వివరించారు. అక్కడ నుంచి బుద్దాం గ్రామ సమీపంలో తుంగ్రభద్ర కాలువ సమీపంలో నీట మునిగిన వరి పంటలను పరిశీలించి రైతులను వివరాలను అడిగి తెలుసుకుని తిరిగి హెలీప్యాడ్‌కు వెళ్లి తిరిగి తాడేపల్లికి వెళ్లారు.

**అధికారులు పనిచేయడం కావాలి**
**- సీఎం జగన్**

అధికారులు వరద ముంపుకు గురైన పొలాల పరిశీలనకు వెళ్లినప్పుడు ఫోటోలకు ఫోజులు ఇచ్చి అక్కడ నుంచి వెళ్లిపోవటం సరికాదని సీఎం జగన్ అధికారులను హెచ్చరించారు. బాధ్యతగా ప్రతి అధికారి పని చేయాలని తెలిపారు. నిబద్ధతతో పని చేస్తే క్షేత్ర స్థాయిలో ప్రతి రైతుకు సాయం అందుతుందన్నారు.

సీఎం జగన్‌తో ఎంపీ నందిగం సురేష్

నీట మునిగి మొలకెత్తిన వరిగింజలు చూపిస్తున్న రైతు

జగన్‌తో అద్దంకి ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య

**ముఖ్యమంత్రి జగన్ పర్యటన దృశ్యాలు**

వేరుశనగ మొక్కలను పరిశీలిస్తున్న సీఎం జగన్

సీఎం జగన్‌తో చిన్నారులు కరచాలనం

ముంపునకు గురైన విషయాలను ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా సీఎంకు వివరిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

సీఎం జగన్‌తో మంత్రి మేరుగ

సీఎం జగన్‌తో పర్చూరు ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్

సీఎంకు అభివాదం చేస్తున్న ప్రజలు

సీఎంతో బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి

సీఎం జగన్‌తో ఎంపీ మోపిదేవి